

# శుభస్వాగతం

## తెలుగు విభాగం

## ఎస్ కె బి ఆర్ కళాశాల

## అమలాపురం

# డాక్టర్ కె టి వి ఎస్ ఆర్ పి పి పద్మజ

- ఎమ్.ఏ, ఎమ్.ఏ, బి.ఇడి, పిహెచ్.డి

తెలుగు అధ్యాపకురాలు

ఎస్ కె బి ఆర్ కళాశాల

అమలాపురం

# వ్యాకరణం.

## పరవస్తు చిన్నయసూరి



- **సంధులు**

- **సంధి** : పూర్వ పరస్వరంబులకుం బరస్వరం ఏకాదేశంబగుట సంధియనం బడు.

- **వివరణ** : పూర్వస్వరం, పరస్వరం కలిసేటప్పుడు పూర్వస్వరం లోపించి, పరస్వరం ఒకటే మిగులుతుంది. దీనిని సంధి అంటారు

- ఉదా : అతడిక్కడ= అతడు+ఇక్కడ ఇందులో 'అతడు' పూర్వపదం. 'ఇక్కడ 'అనునది పరపదం లేదా ఉత్తర పదం. పూర్వపదంలోని చివరి అక్షరం డు లో ఉకారం ఉంది. (డ్+ఉ=డు) ఈ ఉకారమే పూర్వస్వరం.
- 'ఇక్కడ' అనేది పరపదం.ఇది ఇ అనే హ్రస్వాక్షరంతో మొదలయింది.ఇదే పరస్వరం.
- ఇట్లా ఈ పూర్వస్వరం పరస్వరం రెండూ కలిసేచోట సంధి ఏర్పడి పూర్వస్వరం పోయింది.పరస్వరం ఒక్కటే మిగిలింది.

- అతడిక్కడ
- అతడు+ఇక్కడ (పూర్వపదం+పరపదం)
- అతడ్+ఉ+ఇక్కడ (పూర్వస్వరం ఉ)
- అతడ్+ఇక్కడ (పూర్వస్వరం లోపించింది)
- అతడ్+ఇక్కడ (పరస్వరం మిగిలింది)
- అతడి+క్కడ (పరస్వరం, పూర్వస్వరం స్థానంలో చేరింది)
- అతడిక్కడ (పదాలు రెండూ పరస్వరంతో ఒకే పదంగా మారాయి)
- ఇదే సంధి ప్రాథమిక సూత్రం.

- భాషనిబట్టి సంధులు రెండు రకములు:
    1. సంస్కృత సంధులు
    2. తెలుగు సంధులు

2. తెలుగు సంధులు:

తెలుగులో సంధి అనగా : పూర్వ పరస్వరంబులకుం బరస్వరం ఏకాదేశంబగుట సంధియనం బడు.

- వివరణ :పూర్వస్వరం, పరస్వరం కలిసేటప్పుడు పూర్వస్వరం లోపించి పరస్వరం ఒకటే మిగులుతుంది.దీనిని సంధి అంటారు.

- **ఉత్వసంధి:**

1.ఉత్తునకచ్చుపరమైనప్పుడు సంధి నిత్యముగా వస్తుంది (హ్రస్వమైన ఉకారానికి మాత్రమే ఇది వర్తిస్తుంది)

**ఉదా**: రాముడు + అతడు = రాముడతడు (డు లోని ఉ కారానికి అకారం పరమై అకారం నిత్యంగా వచ్చింది)

- **2. ఇత్వ సంధి:**

- ఇత్తునకు సంధి వైకల్పికం. ఏమ్యాదుల్లో ఇత్తునకు సంధి వైకల్పికం (ఏమి, మరి, అది, అవి, ఇది, ఇవి, కాన్) మొదలైనవి ఏమ్యాదులు.

**ఉదా:**

- ఏమి + అంటివి
  ఏమంటివి, ఏమియంటివి
  (సంధి జరిగిన) (సంధి జరుగని)

- మధ్యమ పురుష క్రియలందిత్తునకు సంధి నిత్యం.
- ఉదా: చూచితిరి + ఇపుడు = చూచితిరిప్పుడు
- క్త్వార్థంబైన ఇత్తునకు సంధి లేదు.
- క్త్వార్థంబు అనగా భూతకాలిక అసమాపక క్రియ

- **అత్వ సంధి:** అత్తునకు సంధి బహుళం. బహుళమంటే నిత్యం, నిషేధం, వైకల్పికం, అన్యవిధం అనే నాలుగు కార్యాలు ఉంటాయి.

**నిత్యంగా జరిగేవి**

**ఉదా:**

రామ + అయ్య = రామయ్య (నిత్యం)

**సంధి జరగని నిషేధ రూపం**

**ఉదా:**

దూత + ఇతడు = దూతయితడు (యడాగమ రూపం)

- **వైకల్పికంగా జరగడం:** సంధి జరిగిన రూపం, సంధి జరగని యడాగమ రూపం రెండూ వస్తాయి.

**ఉదా:**

- మేన + అల్లుడు = మేనల్లుడు (సంధి జరిగిన రూపం)

మేనయల్లుడు (సంధి జరుగని యడాగమ రూపం)

**అన్యవిధం:** సూత్రంలో సూచించని విధంగా కొన్ని హల్లులు వచ్చి చేరతాయి.

**ఉదా:**

తామర + ఆకు = తామరపాకు

పుగాగమం అన్య విధంగా వచ్చి చేరింది.

## 4. యడాగమ సంధి:

- సంధి లేని చోట స్వరంబు కంటే పరంబైన స్వరంబునకు యడాగమంబగు.
- సంధి జరిగే అవకాశం లేనప్పుడు పర స్వరానికి ముందు 'య్' కారం ఆగమంగా వచ్చి చేరుతుంది.

**ఉదా:**

వెల + (య్) ఆలు = వెలయాలు

మా + (య్) అమ్మ = మాయమ్మ

- **5. టుగాగమ సంధి:**
- కర్మధాయంలో ఉత్తునకు అచ్చు పరమైనప్పుడు టుగాగమంబగుతుంది.
- **వివరణ:** నామవాచక, విశేషణాలకు సంబంధించిన సమాసం కర్మధారయ సమాసం. ఇందులో పరస్వరానికి ముందు 'ట్' కారం ఆగమంగా వస్తుంది.
- **ఉదా:**

కలుకు+ (ట్) అమ్ము = కలుకుటమ్ము

కర్మధారయమున పేర్వాది శబ్దాలకు అచ్చు పరమైనప్పుడు టుగాగమంబువిభాషనగు.

**పేర్వాదులు**: పేరు, పొదరు, చిగురు, తలిరు.

**ఉదా**: పేరు + ఉరము = పేరుటురము (టుగాగగం రానప్పుడు)

- 6. <u>రుగాగమ సంధి:</u> కర్మధారయంబున 'పేదాది' శబ్దాలకు 'ఆలు' శబ్దం పరమైనప్పుడు రుగాగమంబగు.
  పేదాది శబ్దాలు: పేద, బీద, ముగ్ధ, కొమ, జవ, మనుమ, ఐదవ మొదలైనవి.
  **ఉదా:**
  పేద (ర్) + ఆలు = పేదరాలు
  పరస్వరానికి ముందు 'ర్' కారం చేరి పేదరాలు రూపం వచ్చింది.
  మనుమ(ర్) + ఆలు = మనుమరాలు

- కర్మధారయంబున తత్సమ పదాలకు ‘ఆలు’ శబ్దం పరమైనప్పుడు అత్వంబునకు ఉత్వంబు రుగాగమవుతుంది.

**తత్సమ శబ్దాలు:** ధీర, గుణవంత, ధనవంత, సంపన్న, గంభీర, ధైర్యవంత మొదలైనవి)

**ఉదా:**

ధీర + ఆలు = ధీరు+ ర్ + ఆలు = ధీరురాలు

గుణవంత + ఆలు = గుణవంతు + ర్ +ఆలు= గుణవంతురాలు

- **7. దుగాగమ సంధి**: నీ- నా- తన శబ్దాలకు ఉత్తర పదంబు పరమైనప్పుడు దుగాగమంబు విభాషనగు.
- **విభాష అనగా సంధి జరుగుట, జరగకపోవడం**

**ఉదా:**

నా + (దు) విభుడు = నాదువిభుడు (సంధి జరిగిన రూపం)

నా విభుడు (సంధి జరగని రూపం)

తన + (దు) కోపం = తనదు కోపం ( సంధి జరిగిన రూపం)

తన కోపం (సంధి జరగని రూపం)

- **8. నుగాగమ సంధి:** ఉదంత తద్ధర్మార్థ విశేషణానికి అచ్చుపరమైనప్పుడు నుగామమంబగు.
**తద్ధర్మార్థకాలు:** భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లో జరిగే క్రియలు. హ్రస్వమైన ఉకారం చివర ఉన్న తద్ధర్మార్థక క్రియలకు అచ్చుపరమైతే నుగాగమం వస్తుందని సూత్రార్థం.
ఉదా:
చేయు + (న్) ఎడ = చేయునెడ
వ్రాయు + (న్) అది = వ్రాయునది

- 2.షష్ఠీ తత్పురుష సమాస మందలి ఉకార, ఋకారంబులకు అచ్చుపరమైనప్పుడు నుగాగమంబగు.

**ఉదా**:

రాజు + (న్) ఆనతి = రాజునానతి

చెరువు + (న్) ఉదకం = చెరువునుదకం

- షష్ఠీ తత్పురుష సమాస మందలి ఉకార, ఋకారంబులకు అచ్చుపరమైనప్పుడు నుగాగమంబగు.

  **ఉదా:**

  రాజు + (న్) ఆనతి = రాజునానతి

  చెరువు + (న్) ఉదకం = చెరువునుదకం

- **వివరణ:** ద్విరుక్తటకారమంటే ద్విత్వటకారమని అర్థం. ద్విత్వటకారం ఆదేశంగా వచ్చి ఈ రూపాలు వచ్చాయి.

- ఉదా:

కుఱు+ (ట్ట్)+ ఉసురు = కుట్టుసురు
చిఱు + (ట్ట్) ఎలుక = చిట్టెలుక
కడు + (ట్ట్) ఎదురు = కట్టెదురు
నడు + (ట్ట్) ఇల్లు = నట్టిల్లు
నిడు + (ట్ట్) ఊర్పు = నిట్టూర్పు

- 10. సరళాదేశ సంధి: ద్రుత ప్రకృతికం మీది పరుషాలకు సరళములగు.
ఉదా: పూచెను + కలువలు, పూచెను గలువలు: పరుషమైన కకారం సరళంగా (గ) మారింది.
ఆదేశ సరళాలకు ముందున్న ద్రుతానికి బిందు సంశ్లేషణలు విభాషనగు. పూచెను + గలువలు - పూచెంగలువలు; పూచెన్గలువలు: పూచెనుగలువలు, పూచెగలువలు అనే నాలుగు రూపాలు వస్తాయి.
సమాసములందు స్వత్వ సంశ్లేషణ రూపాలుండవు. అర సున్నా రూపం మరో సూత్రంతో నిషేధానికి గురైంది.
'పూచెంగలువలు' అనే ఒక్క రూపం మాత్రమే ఉంటుంది.

- 2. ద్వంద్వ సమాసాల్లో పదాలపై పరుషాలకు గ, స, డ, ద, వలు ప్రాయికంగా వస్తాయి.
ఉదా: తల్లి + తండ్రి = తల్లిదండ్రులు
3. తెనుగుల మీది సాంస్కృతిక పరుషాలకు గ, స, డ, ద, వలు రావు. తెలుగు పదాలకు పరంగా వచ్చిన తత్సమ పదాల్లోని పరుషాలకు గ, స, డ, ద,వలు రావు.
ఉదా:
వాడు + కంసారి = వాడు కంసారి
వీడు + చక్రపాణి = వీడు చక్రపాణి
(ఈ ఉదాహరణలో క, చ అనే పరుషాలకు గ,స,లు రాలేదు)

- **12. ఆమ్రేడిత సంధి:**

1. అచ్చునకు ఆమ్రేడితం పరమైనప్పుడు సంధి తరచుగానగు. ద్విరుక్తం పదరూపం ఆమ్రేడితం. ఒక పదాన్ని రెండుసార్లు ఉచ్ఛరించినప్పుడు రెండోసారి ఉచ్ఛరించినదాన్ని ఆమ్రేడితమంటారు.

**ఉదా:**

ఔర + ఔర (ఆమ్రేడితం) =ఔరౌర

ఆహా + ఆహా = ఆహాహా

- 2. ఆమ్రేడితం పరమైనప్పుడు కడాదుల తొలి అచ్చు మీది వర్ణంబులకెల్లా అదంతంబగు ద్విరుక్తటకారంబగు
<u>కడాదులు</u>: కడ, చివర, తుద, మొదలు, తెరువు, నడుమ మొదలైనవి.
<u>ఉదా:</u>
క(డ)ట్ట + కడ = కట్టకడ
చివ(ట్ట)ర + చివర = చిట్టచివర
కడాదుల్లో తొలి అచ్చు తర్వాత వర్ణాలన్నింటికీ లోపం వచ్చి వాటి స్థానంలో అదంతమైన ద్విత్వటకారం వచ్చింది.

- **13. పుంప్వాదేశ సంధి:** కర్మధారయమందలి ము వర్ణానికి
- 'పుంపు'లగు ము వర్ణానికి 'పువర్ణం' బిందు పూర్వక పువర్ణం (ంపు) రెండు రూపాలు వస్తాయి.
**ఉదా:**
సరసము + మాట = 1. సరసపు మాట 2. సరసంపు మాట
విరసము + వచనం = 1. విరసపు వచనం 2. విరసంపు వచనం

- **14. త్రిక సంధి:**

1. ఆ, ఈ, ఏ అనే సర్వనామాలను త్రికములు అంటారు. **ఉదా:** ఆ + కన్య
2. త్రికంబు మీది అసంయుక్త హల్లునకు ద్విత్వం బహుళంగా వస్తుంది.
**ఉదా:** ఆ + క్కన్య
3. ద్విరుక్తంబగు హల్లు పరమైనప్పుడు ఆచ్చికంబగు దీర్ఘం హ్రస్వం అవుతుంది.
**ఉదా:** ఆ + క్కన్య = అక్కన్య మూడు సూత్రాలతో - అక్కన్య రూపం వస్తుంది.


ధన్యవాదాలు